# వెనుకబడిన తరగతుల వారి జాతీయ సంఘు నియమావళి, 1994

# (The National Commission for Backward Classes Rules, 1994)

**రిజిస్ట్రేషన్ (అధికార నమోదు సంఖ్య) నంబరు డి.ఎల్.33004/96.**
**(Registration No. D.L. 33004/96).**

**భారత దేశము యొక్క ప్రభుత్వ పత్రిక.**
**(The Gazette of India)**

**అసాధారణమైన**
**(Extra-ordinary)**

| | | |
|---|---|---|
| **భాగము-II** | **ఖండము-3** | **ఉప-ఖండము (1)** |
| **( Part-II)** | **(Section-3)** | **(Sub-Section-(1)** |

**అధికార సంఘుముచే ప్రచురింపబడినది (Published by Authority)**

**[సంఖ్య 75] న్యూ ఢిల్లీ, మంగళవారము, ఫిబ్రవరి 20, 1996/ఫాల్గుణ 1, 1917**
**[Number 75] New Delhi, Tuesday, February 20, 1996, Phalguan-1, 1917)**

**సంక్షేమ మంత్రిత్వ శాఖ**
**(Ministry of Welfare)**

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13వ తేదీ, 1996.

G.S.R. 100 (E) – వెనుకబడిన తరగతుల వారి జాతీయ సంఘుం చట్టం (Act) 1993 (1993 లో 27) సెక్షన్ (ఖండము) 17 లోని ఉప ఖండము (2)(ఏ) ప్రకారము ఇచ్చిన అధికారములను అమలు చేసే క్రమంలో, కేంద్ర ప్రభుత్వం, ఈ క్రింద విధంగా నియమావళి (Rules) ను ఏర్పరిచింది.

అంటే (namely):-

1) సంక్షిప్త శీర్షిక మరియు ప్రారంభం (Short title and commencement).

i. ఈ రూల్స్ (Rules) నియమావళిని వెనుకబడిన తరగతుల వారి జాతీయ సంఘు నియమావళి, 1996 గా పిలువవచ్చును (అధ్యక్షుడు మరియు సభ్యుల జీత, భత్యములు మరియు ఉద్యోగ నియమ, నిబంధనలు).

ii. (2) ప్రభుత్వ పత్రిక (Official Gazette) లో ప్రచురణ జరిగిన నాటి నుండి ఈ నియమావళి అమలు లోనికి వస్తుంది.

2) <u>నిర్వచనములు (Definitions):</u> ఈ నియమావళిలో, సందర్భం వేరుగా కోరితే తప్ప,

'యాక్ట్' (చట్టం) అంటే అర్థం, వెనుకబడిన తరగతుల వారి జాతీయ సంఘు నియమావళి చట్టం (National Commission for Backward Classes Act, 1993) 1993, [27 Of 1993] [1993లో 27].

i. 'కమీషన్ (సంఘం) 'అంటే వెనుకబడిన తరగతుల వారి జాతీయ సంఘం అని అర్థం.
ii. 'ఛెయిర్ పెర్సన్ (అధ్యక్షుడు)' అంటే, చట్టంలోని ఖండము 3లో, ఉప ఖండము (2)(ఏ) ప్రకారము నియమింపబడిన సంఘుము యొక్క అధ్యక్షుడు అని అర్థం.
iii. 'మెంబర్ (సభ్యుడు) 'అనగా సంఘుములో ఒక సభ్యుడు అనియు మరియు అధ్యక్షుడు అని కూడా అర్థం.
iv. ఇందులో ఉపయోగించబడిన పదాలు, అర్థాలు, నిర్వచింపబడికపోయినా, చట్టం (యాక్ట్) లో ఏ అర్థంలో ఉపయోగించాలో ఆ అర్థమే తీసుకొనవలసి ఉంటుంది.

3) **జీత, భత్యములు (Salaries and allowances):** (1) అధ్యక్షునికి, అతడు ముందు చేసిన ఉద్యోగంపై ఆధారపడి, ఒక సుప్రీమ్ కోర్ట్ జడ్జి లేక ఒక హై కోర్ట్ జడ్జి తో సమానంగా జీతం ఉంటుంది. (2) అధ్యక్షుడు కాకుండా మిగిలిన ప్రతి సభ్యుడికి భారత ప్రభుత్వమునకు సెక్రటరీ (కార్యదర్శి) హోదాలో పనిచేసే వ్యక్తితో సమానంగా జీతం ఉంటుంది.

4) **స్థాయి మరియు హోదా (Rank and Status):** అధ్యక్షునికి, అతడి పూర్వ ఉద్యోగంపై ఆధారపడి, ఒక సుప్రీమ్ కోర్ట్ జడ్జి హోదా గాని, ఒక హై కోర్ట్ జడ్జీ హోదా గాని ఉంటుంది. ఇతర సభ్యులు, భారత ప్రభుత్వమునకు సెక్రటరీ (కార్యదర్శి)గా పని చేసే వారి హోదాతో సమానంగా ఉంటుంది.

5) **సమ్ప్చుయరీ అలవెన్స్ (Sumptuary Allowance)**: (శ్రేష్టమైన వ్యయం) తరచు సవరించబడే ఈ భత్యం నుండి ఒక సిట్టింగ్ హై కోర్టు జడ్జికి అందేటటువంటి అంత అలవెన్స్ అధ్యక్షునికి కూడా ఇవ్వబడుతుంది.

6) సభ్యునిగా నియమింపబడిన తరువాత, అతడు పూర్వ పదవి నుండి విరమణ పొందుతారు:- కేంద్రము లేక రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూ కమిషన్ (సంఘం) లో నియమింపబడిన సభ్యులు, వారి నియామకం రోజే వారి పూర్వ పదవి నుండి పదవి విరమణ (retire) చేయాలి.

7) **సెలవు:-** అధ్యక్షుడు మరియు ప్రతి సభ్యుడు ఈ క్రింది తెలిపిన విధంగా సెలవు (leave) కు అర్హులు.

i. కేంద్ర ప్రభుత్వ పరిపాలన, ఉద్యోగులు (Central Civil Service (Leave) Rules 1972 (సెలవు) నియమావళి, 1972, ఎప్పటికప్పుడు సవరించబడిన లీవు రూల్స్ ప్రకారం, ఆర్జిత సెలవు (earned leave), సగం జీతంపై సెలవు (half day leave) ప్రత్యామ్నాయ సెలవు (commuted leave) ఇవ్వబడతాయి.
ii. తరచు సవరించబడే, సెంట్రల్ సివిల్ సర్వీస్ (లీవ్) రూల్స్, 1972 ప్రకారం తాత్కాలిక ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వబడే అసాధారణ సెలవు (extra ordinary leave) ఇవ్వబడుతుంది.

8) పెన్షన్ (విశ్రాంత ఉద్యోగ వేతనం – Pension)

1. కేంద్రం లేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగములో వలె, అధ్యక్షుడు లేక సభ్యుడు, వారు నియమింపబడినపుడు, వారు నియమింపబడిన ఆరు నెలల కాలంలో కానీ, లేక వారి పదవి విరమణ వయసు సమయంలో గాని ఏది ముందైతే దాని ప్రకారం వారి ఎంపికను పెన్షన్ విషయమై స్పష్టం చెయ్యాలి. అతడు అధ్యక్షుడు లేక సభ్యునిగా నియమింపబడిన నాటినుండి అతడి పూర్వ ఉద్యోగం యొక్క పెన్షన్ మరియు ఇతర భత్యములను ఆ ఉద్యోగం యొక్క నియమావళిననుసరించి పొందగలుగుతారు. అటువంటి సందర్భంలో, వారు తమ పెన్షన్ ను కమ్యూట్ చేసి వుంటే (కొన్ని సంవత్సరాలకు, పెన్షన్ ను ముందుగానే తీసుకోవడం). ఆ ధనమును అతడి పదవీ విరమణను చేయగా వచ్చిన ధనము నుండి తీసివేస్తారు. తరువాత, అతడు తన పెన్షనును ఇతర పదవి విరమణ భత్యాలను విడిగా పొందుతాడు.
2. అధ్యక్షుడు, లేక ఒక సభ్యుడు, వారి నియామకం జరిగినప్పుడు కేంద్ర /రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయి, అతడు తన ఎంపికను సబ్-రూల్ (1) (Sub-rule -1)లో తెలిపినట్లు చేయినట్లయి, తన పూర్తి ఉద్యోగ నియమావళినను సరించి, ఇప్పటి అధ్యక్ష లేక సభ్యుని పదవి యొక్క పెన్షన్ మరియు ఇతర భత్యాలు పొందుతారు.
3. అధ్యక్షుడు, లేక సభ్యుడు, వారి నియామకానికి ముందు ఎటువంటి కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగమూ చేయనట్లయితే, పెన్షన్ ఇవ్వబడదు.

9. ప్రావిడెంట్ ఫండ్ (Provident Fund – భవిష్యనిధి)- అధ్యక్షుడు లేక సభ్యుడు కమీషన్ లో నియామకానికి ముందు కేంద్ర ప్రభుత్వ లేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, భవిష్యనిధి లేక కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ లో సభ్యుడిగా ఉన్నందున అతడు పదవి విరమణ చేసేవరకూ, అతడి పూర్వ ఉద్యోగ నియమావళి (Rules) ప్రకారం, ప్రావిడెంట్ ఫండ్ కు ఇవ్వవచ్చు. 'కంట్రీబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్' విషయంలో (యజమాని, భవిష్యనిధిలో తమ ఉద్యోగి నిమిత్తమై ఇచ్చేది). ఈ నిధికి, అధ్యక్షుడు లేక సభ్యుడు కమీషన్ లో నియమింపబడిన నాటినుండి, ఆ అధ్యక్షుడు, లేక సభ్యుడు తమ పూర్వ ఉద్యోగంలో ఉండి ఉంటే ఇవ్వబడు భవిష్యనిధి ధనమును, కమీషన్, భవిష్యనిధికి చెల్లిస్తుంది.

**__వివరణ:__** ఈ సబ్-రూల్ (Sub rule ఉప-నియమం) నందు ఉన్న పద్ధతి ప్రకారం, సభ్యుడు ఎంచుకున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి అతడి నియామకం జరిగిన ఆరు నెలలో సమయం లోపల వ్రాత పూర్వకంగా తెలుపవలసి ఉంటుంది. ఈ విధంగా అతడు ఎంచుకున్న విషయం మార్చడానికి ఇక వీలు పడదు.

(2) అధ్యక్షుడు లేక సభ్యుడు అతని నియామక సమయానికి:

i. కేంద్ర ప్రభుత్వము లేక రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగిగా ఉండి, అతడి పెన్షను మరియు ఇతర పదవివిరమణ వలన వచ్చే ధనాన్ని, ఈ నియామకానికి ముందు చేసిన ఉద్యోగానికి సంబంధించిన రూల్స్ ప్రకారం తీసుకొనుటను, ఎంచుకున్నచో.

ii. కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక ప్రభుత్వము లేక ప్రభుత్వ అధీనంలో పూర్తిగా ఉన్న లేక కొంతవరకూ ఉన్న సంస్థలలో ఉద్యోగిగా, పనిచేసి పదవి విరమణ చేసినచో. లేక

iii. కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక లేక ప్రభుత్వ ఆధీనంలో పూర్తిగా ఉన్న లేక కొంతవరకూ ఉన్న

iv. సంస్థలలో పనిచేయనిచో.. 'కంట్రీబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ '(యజమాని చెల్లించే భవిష్యనిధి సొమ్ము) పథకంలో చేరడానికి అర్హులు. ఎప్పటికప్పుడు సవరణలు చేయబడే 'కంట్రీబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్ ' (ఇండియా) 'రూల్స్ 1962' ప్రకారం ఈ పథకం నిర్వహింపబడుతుంది.

10. చివరి నిబంధన రెసిడ్యుయరీ ప్రొవిజన్ (1) అధ్యక్షుని విషయంలో, ఖచ్చితమైన నిబంధనలను వివరించని రూల్స్ లో కొన్ని.

i. అధ్యక్షుడుగా, ఒక సుప్రీమ్ కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ లేక హైకోర్ట్ సిట్టింగ్ జడ్జ్ నియమింపబడినపుడు, వారికి వర్తించే నియమావళి, నియమింపబడన తర్వాత కూడా వర్తింపబడుతుంది.

ii. అధ్యక్షుడిగా ఒక పదవీ విరమణ చేసిన సుప్రీమ్ కోర్ట్ జడ్జ్ లేక హై కోర్ట్ జడ్జి నియమింపబడినప్పుడు, (రిటైర్డ్) పదవి విరమణ చేసిన జడ్జిలకు, ప్రభుత్వం నిర్దేశించిన విధానం ప్రకారం వారి 'ఎంక్వైరీ కమీషన్ లు /కమిటీలు' కు నియమింపబడినప్పుడు ఇవ్వబడే జీతము మొదలైనవి ఇప్పుడు కూడా ఇవ్వబడతాయి.

(2) సభ్యుల ఉద్యోగ నియమాలను వివరించని రూల్సు: భారతదేశ ప్రభుత్వానికి సెక్రటరీ (కార్యదర్శి)గా పనిచేసి, సభ్యుడిగా నియమింపబడినపుడు, అతడి పూర్వ ఉద్యోగం నిరంతరం సవరింపబడే నియమావళి వర్తిస్తుంది.

(నెంబరు No 12011/62/93-BCC)

డా. ఎమ్.ఎస్. అహ్మద్, జాయింట్ సెక్రటరీ, (సంయుక్త కార్యదర్శి),

ప్రచురణ (Printed by) ది మేనేజర్ (The Manager), భారత ప్రభుత్వ ప్రచురణాలయము (Government of India Press),
రింగ్ రోడ్ (Ring Road)
మాయాపురి, (Mayapuri)
న్యూ ఢిల్లీ-110064.(New Delhi-110064). మరియు పబ్లిషర్ (Printed by) ది కంట్రోలర్ ఆఫ్ పబ్లికేషన్స్, (The Controller of Publications) (ప్రచురణ నిర్ణయాధికారి)
ఢిల్లీ-110054, 1996 (Delhi-110054, 1996).